నిర్మించారు.. వదిలేశారు !

- నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు
- ఉపయోగంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి

రామన్నపేట : రామన్నపేట మండలకేంద్రంలో పలు ప్రభుత్వ భవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. ఏండ్ల తరబడి ఉపయోగించక పోవడం, సరైన మేయింటనెన్స్ లేకపోవడం మూలంగా భవనాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. అవసరమైన మరమ్మతులు చేస్తే కొన్ని భవనాలు ఉపయోగపడే అవకాశం ఉన్నది.

పీఆర్‌డీఈ కార్యాలయం

మండలకేంద్రంలోని పీఆర్‌డీఈ కార్యాలయం నిరుపయోగంగా ఉన్నది. గెస్ట్‌హౌస్ ఆవరణలో నిర్మించిన కొత్త భవనంలోకి ఆఫీసు మార్చిన తరువాత కొంతకాలం ఐసీడీఎస్ వారు గోదాము కోసం ఉపయోగించారు. ప్రస్తుతం భవనంతోపాటు సిమెంట్‌రేకుల పైకప్పుతో కూడిన గోదాములు నిరుపయోగంగా ఉన్నాయి. పటిష్టమైన బేస్‌మెంట్, మందమైన గోడలు కలిగిన భవనంతోపాటు గోదాములకు అవసరమైన మరమ్మతులు చేస్తే కొంతకాలం ఉపయోగపడేవి. మరమ్మతులు చేసినా ఉపయోగపడని ఝొడల పట్టణం మధ్యలో అందరికీ అందుబాటులో ఉండే విలువైన ఆ స్థలంలో కొత్త భవనాలు నిర్మిస్తే పలు ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయవచ్చని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.



నిరుపయోగంగా ఉన్న పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం

లక్షణంగా ..

మండలకేంద్రంలోని మైనార్టీ కాలనీ శివారులో సుమారు ఇరవై సంవత్సరాల క్రితం ఉర్దూ మీడియం పాఠశాల కోసం తరగతి గదులను నిర్మించారు. విద్యాశాఖకు అప్పగించలేదు. పట్టణానికి దూరంగా ఉండడం, అప్పట్లో మైనార్టీ కాలనీలో తక్కువగా ఇండ్లు ఉండడం వల్ల తరగతి గదులు ఉపయోగంలోకి రాలేదు. లక్షలు వ్యయం చేసి నిర్మించిన భవనం దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉన్నది. ఊరి చివర్లో ఉండడంవల్ల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారే ప్రమాదం ఉన్నది.



పంచాయతీరాజ్ డీఈ కార్యాలయానికి సంబంధించిన గోదాములు

ఉపయోగంలోకి తీసుకురావాలి



మండలకేంద్రంలోని పీఆర్ సబ్ డివిజన్ కార్యాలయం పట్టణం మధ్యలో ఉన్నది. భవనమునకు అవసరమైన మరమ్మత్తులు చేస్తే ఒకటి రెండు ప్రభుత్వ కార్యాలయాలను అందులో ఏర్పాటు చేయవచ్చు. అందరికీ అనువైన స్థలం. ఐసీడీఎస్, ఆర్ అండ్ బీ, సబ్‌రిజిస్ట్రార్, ఎఎస్‌డబ్ల్యూఓ వంటి డివిజన్ కార్యాలయాలు అద్దెభవనాల్లో కొనసాగుతున్నాయి.

– బొడ్డుపల్లి వెంకటేశం, సీపీఎం మండలకార్యదర్శి

నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్



యాదగిరిగుట్టలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్‌వీ నాయకులు

యాదగిరిగుట్ట: అధికారంలోకి వచ్చిన వెంటనే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్.. మాట మార్చి నిరుద్యోగులను మోసం చేస్తుందని బీఆర్ఎస్‌వీ ఆలేరు నియోజకవర్గ నాయకుడు ఒగ్గు మల్లేష్ అన్నారు. జాబ్ క్యాలెండర్‌లో పోస్టులు లేకుండా విడుదల చేయడాన్ని నిరసిస్తూ యాదగిరిగుట్టలో శనివారం నిరసన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఎడవెల్లి రఘువరన్, గోపి వంశీ, కర్రె మధు, రాంబాబు, లింగం, ఉపేందర్, చంద్ర వంశీ, భాను, గౌడ శ్రీశైలం, ఒగ్గ శ్రీకాంత్, చల్లూరి శ్రావణ్ తదితరులున్నారు.

నిరుద్యోగులను ముంచిన సీఎం

మోత్కూరు : ఉద్యోగ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను సీఎం రేవంత్‌రెడ్డి నిలువునా ముంచాడని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను ఆరోపించారు. శనివారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయని చూపకుండా, ఎప్పుడు, ఏ పరీక్ష పెడతాము, అర్హత అనేది తప్ప జాబ్ క్యాలెండర్‌లో ఏమీ లేదన్నారు. అర్హత, టెట్ పరీక్షలను ఉద్యోగ క్యాలెండర్‌లో ప్రకటించక పోవడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు చేతరాశి వెంకన్న, కూరెళ్ల పరమేష్, కంచర్ల క్రాంతికుమార్, అన్నందాసు విద్యాసాగర్, కూరెళ్ల ఇంద్రశేఖర్, ఎం.శ్రీను, జిట్ట సాయికుమార్, పురుగుల రమేష్, జంగ నరేష్, కూరెళ్ల రమేష్ పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి

వలిగొండ : గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలగోని జయరాములు కోరారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కల్లుగీత కార్మిక సంఘం నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బడ్జెట్‌లో కల్లు గీత కార్మికుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మండలంలోని నందనం గ్రామంలో ఏర్పాటు చేసిన నీర ఉత్పత్తుల కేంద్రానికి నిధులు కేటాయించాలన్నారు. అంతకు ముందు సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రాగీరు కృష్ణయ్య, పల్సుం స్వామి, మద్దెల రాజయ్య,సత్తయ్య, అంజయ్య, లింగం, బందారపు దనుంజయ్య,గోపాల్, చంద్రమౌళి, శంకర్య తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం

ఆత్మకూరు(ఎం): ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వచ్చేలా ఉద్యమాన్ని నడిపిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి మండలంలోని పల్లెర్లలో శనివారం రాత్రి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు నల్ల చంద్రస్వామి, అఖిల పక్ష నాయకులు సామ నల్లారెడ్డి, ఏదుళ్ల మల్లారెడ్డి, సామ నరేందర్‌రెడ్డి, నల్ల బాలరాజు, మేడి రామలక్ష్మయ్య, మత్స్యగిరి, మేడి స్వామి, పాదుగు వెంకటేశం పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

రామన్నపేట : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పునివ్వడం హర్షణీయమని బోగారం అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షుడు మేడి కృష్ణ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మంద కృష్ణ మాదిగ పోరాటం ఫలించిందని, సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగ ఉపకులాలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.



ఆత్మకూరు(ఎం): పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మోదీ, మందకృష్ణ చిత్రపటాలకు పాలభిషేకం

సంస్థాన్ నారాయణపురం: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో పీఎం మోదీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగల చిత్ర పటాలకు శనివారం మండల కేంద్రంలో పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ దళిత మోర్చా మండల అధ్యక్షుడు గభిక్షం, బచ్చనగోని దేవేందర్, భాస్కర్ నరసింహ, నందగిరి జగత్ పాల్గొన్నారు.

స్వర్ణగిరిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

భువనగిరి : పట్టణ శివారులోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ ధర్మకర్తలు స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మురళీకృష్ణ, తదితరులు ఉన్నారు.

పొట్టి శ్రీరాములు పేరును తొలగించొద్దు

ఆలేరురూరల్: తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం ప్రభుత్వానికి భావ్యం కాదని జిల్లా ఆర్యవైశ్య మహాసభ సేవాదళ్ కమిటీ అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్ అన్నారు.శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆర్య వైశ్య సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన గొప్ప మహనీయుడి అన్నారు. పొట్టి శ్రీరాములు పేరు బదులుగా సూరవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలని భావించడం ఎంత మాత్రం సరికాదన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములను అగౌరవ పర్చడమే అన్నారు. ప్రభుత్వ మరోసారి పునరాలోచన చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆసంఘం కోశాధికారి కస్తూరి వెంకటేష్, సముద్రాల శివ, వెంకటేష్ పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి

చౌటుప్పల్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు ఇప్పటి నుండే కష్ట పడి పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో వివిధ మోర్చాల అధ్యక్షులు, పదాధికారులను నియమించి శనివారం నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేస్తుందో ఇంటింటికీ వెళ్లి చెప్పాలన్నారు. మహిళామోర్చా అధ్యక్షురాలిగా ఊడుగు విజయలక్ష్మి, కిసాన్‌మోర్చా అధ్యక్షుడిగా పర్నె శేఖర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా కానుగు వెంకటేశం, ఎస్సీమోర్చా అధ్యక్షుడిగా ఊదరి రాజ్‌కుమార్, సోషల్ మీడియా కన్వీనర్‌గా చీకూరి సాయిరాం, మున్సిపల్ కమిటీ ఉపాధ్యక్షుడిగా తోర్పునూరి లక్ష్మణ్,చ కార్యదర్శులుగా కొండాపురం దుర్గయ్య, గోపనబోయిన లింగస్వామి, మలిగె రవిలను నియమించారు. బీజేపీ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఆలె చిరంజీవి, ఉబ్బు భిక్షపతి, బుడ్డ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాలను అందజేస్తున్న నాయకులు

సేవలు అభినందనీయం



పండ్లు పంపిణీ చేస్తున్న జడ్జిలు ప్రదీప్, చందన

వలిగొండ : సాధన మానసిక వికలాంగుల సేవా సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి చందన అన్నారు. శనివారం మండలంలోని టేకుల సోమారం గ్రామ పరిధిలో గల సాధన మానసిక వికలాంగుల సేవా సంస్థను సందర్శించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు మామిడి వెంకట్‌రెడ్డి,బార్ అసోసియేషన్ కోశాధికారి సాయిదీప్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సంస్థాన్ నారాయణపురం: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం సర్వేల్, చిమిర్యాల గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమాంలో నాయకులు దోనూరి జైపాల్‌రెడ్డి, షేక్ షబ్బీర్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. పట్టణ కేంద్రంలోని 14వ వార్డులో నిర్మించనున్న అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను శనివారం ఆయన ప్రారంభించారు. అదే విధంగా బంగారిగడ్డ, శివాజీనగర్ కాలనీల్లో నిర్మించనున్న ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణ ప్రాంతాలను పరిశీలించి మాట్లాడారు. వార్డులవారీగా గుర్తించిన సమస్యలను ప్రణాళిక ప్రకారం పరిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, డీఈ మనోహర, ఏఈ వెనెల్‌కుమార్, కౌన్సిలర్ అరుణబాలకృష్ణ పాల్గొన్నారు.

వలంటీర్ల శ్రమదానం

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శనివారం శ్రమదానం చేశారు. కళాశాల ఆవరణలోని పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. మొక్కలకు పాదులు చేసి నీళ్లు పోశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.సంజీవ, ప్రోగ్రాం ఆఫీసర్లు ఉప్పల నర్సింహరావు, దొడ్డి అశోక్‌కుమార్, అధ్యాపకులు మాలె వెంకట్‌రెడ్డి, మందడి వెంకట్‌రెడ్డి, పున్నారావు, శ్రీకాంత్, కిరణ్, నగేష్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి బదలాయించాలి

చౌటుప్పల్ : పంచాయతీరాజ్ శాఖ నుంచి పురపాలక శాఖకు పంపించిన స్కేల్ పోస్టులను అధికారికంగా మున్సిపల్ శాఖకు బదలాయింపు చేయించాలని కోరుతూ ఎస్ఎంఆర్ సానిటేషన్ వర్కర్స్ గ్రూప్ ప్రతినిధులు శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాంలను కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని వారి నివాసాలకు వెళ్లి వినతిపత్రాలు అందజేశారు. పంచాయతీల నుంచి మున్సిపాలిటీలలో విలీనం అయినప్పటికీ అధికారిక ఉత్తర్వులు లేకపోవడంతో జీతాలు మాత్రం మండల పరిషత్‌ల నుంచి తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు.

ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు చెల్లించాలి



గుట్టలో మాట్లాడుతున్న కర్రె ప్రవీణ్

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు చెల్లించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ కురుమ కోరారు. యాదగిరిగుట్టలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొండపైన ఔట్ సోర్సింగ్ సిబ్బంది జీతాలు లేక ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ నాయకులు ఎందుకు స్పందించడం లేదన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కాధూరి అచ్చయ్య, మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, ఉపాధ్యక్షులు బందారపు మల్లేష్, బీజేవైఎం పట్టణ, మండల అధ్యక్షుడు బోడ బుచ్చిబాబు, గుండ్లపల్లి మధు, ఓబీజీ అధ్యక్షుడు మందోజు నరేష్, పలుగుల సురేష్, ఆకుల దేవేందర్, సూధగాని శివ తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్టలో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు కంబాల వెంకటేష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాలయ ఉద్యోగులు దాదాపు 14 సంవత్సరాలుగా ఇక్కడే ఉండడం వలన కొండపైన అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయన్నారు. నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని పోటీ పరీక్షలు రాసే కొత్త అభ్యర్థులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5వ తేదీన భువనగిరిలో జరిగే యువజన సమాఖ్య జనరల్ బాడీ సమావేశానికి యువత పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు అనంతుల నర్సింహ్మా, కంబాల రాజు, సంగి అరవింద్, పి మహేష్, టి శేఖర్, నర్సింహ పాల్గొన్నారు.

క్లుప్తంగా

రోటరీక్లబ్ అధ్యక్షుడికి సన్మానం



రోటరీక్లబ్ అధ్యక్షుడిని సన్మానిస్తున్న సభ్యులు

భువనగిరి టౌన్ : రోటరీక్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ నూతన అధ్యక్షుడిగా ఎండీ హనీఫ్ మేమాన్ ఎన్నికయ్యారు. అధ్యక్షుడితో పాటు మాజీ అధ్యక్షుడు పక్కిరు కొండల్‌రెడ్డిని శ్రీ రాఘవేంద్ర పరపతి సంఘం సభ్యులు సన్మానించారు.

అర్హులకు గృహజ్యోతి పథకం వర్తింపజేస్తాం



మాట్లాడుతున్న శ్రీవాణిరవికుమార్

భువనగిరి టౌన్ : అర్హులందరికీ గృహజ్యోతి పథకం వర్తింపజేస్తామని 35వ వార్డు కౌన్సిలర్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ అన్నారు. వార్డులో కొన్ని కుటుంబాలకు సాంకేతిక కారణాలతో గృహజ్యోతి పథకం అమలు జరగడంలేదని తెలిపారు. వార్డు ప్రజలతో విద్యుత్ డీఈ మల్లికార్జున్, ఏ.ఈ సాయి కృష్ణతో కలిసి నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మట్లాడారు. కార్యక్రమంలో ఎలిమినేటి కుమార్, జోగు ఆంజనేయులు, ముత్యాల రాజు, సురేష్, కిష్టయ్య, గౌరెంకల లక్ష్మి, లక్ష్మి, రేణుక, పద్మ పుష్ప, మంగమ్మ పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం): భువనగిరి పట్టణంలో ఈ నెల 10,11న జరుగనున్న ఆవాజ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ ఆ కమిటీ నాయకులు శనివారం మండల కేంద్రంలో కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షంతో పాటు గ్రామస్తులు ఎండి అజీమొద్దీన్ ఎండి మొలిసాహెబ్, ఎండి జమాల్, రంజాన్, హరూన్ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా మంజుల



మంజుల

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా మంజుల శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ రామానుజచార్యులు సిక్రిందాబాద్‌లోని ఆర్.ఎల్.డీ.జీ.జే.సీ కళాశాలకు బదిలీపై వెళ్లారు. జనగాం జిల్లా కేంద్రంలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న మంజుల బదిలీపై యాదగిరిగుట్ట జూనియర్ కళాశాలకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ మంజులను కళాశాల అధ్యాపకులు సన్మానించారు.


నీట్‌లో 643వ ర్యాంకు



వెన్నెల

రామన్నపేట : కాళోజీ నారాయణరావు తెలంగాణ ఆరోగ్య విశ్వవిద్యాలయం వారు నీట్ 2024 మార్కుల ఆధారంగా శనివారం ప్రకటించిన రాష్ట్రస్థాయి మెరిట్‌లిస్ట్‌లో రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన కూరెళ్ల వెన్నెలకి 643వ ర్యాంకు దక్కింది. నీట్ అర్హత పరీక్షల్లో వెన్నెల 720 మార్కులకు గాను 628 మార్కులు సాధించింది. గ్రామానికి చెందిన స్వర్ణకారుడు కూరెళ్ల భిక్షమాచారి-కవితల రెండవ కూతురు వెన్నెల. చౌటుప్పల బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదివి 9.8జీపీఏను సాధించింది, హైదరాబాద్ శ్రీచైతన్య జూని యర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసింది. ఇంటర్ బైపీసీలో 984మార్కులు సాధించింది.

సీలింగ్ ఫ్యాన్లు బహూకరణ



ఫ్యాన్లు అందజేస్తున్న ర్యాకల శ్రీనివాస్

భువనగిరి : పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలకు శనివారం రెడ్‌క్రాస్ భువనగిరి డివిజన్ కమిటీ డైరెక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఫ్యాన్లు బహూకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలకు అందజేస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, డివిజన్ కమిటి చైర్మన్ సద్ది వెంకట్‌రెడ్డి,వెల్లంకి పురుషోత్తంరెడ్డి, ఎస్ మల్లేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వివేకానందుని బోధనలు ఆచరణీయం

రామన్నపేట : విశ్వగురువు స్వామి వివేకానందుని బోధనలు సర్వదా ఆచరణీయమని రామన్నపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం యజ్ఞ ఫౌండేషన్‌వారు మండలకేంద్రంలోని ఉన్నతపాఠశాల విద్యార్థులకు వివేకానందుని జీవితం-సందేశం పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు పాలెం వెంకటేష్, యాట మహేందర్, నల్ల ఉదయ్‌కిరణ్, నల్ల భూమిక, కాకులారం రాణాప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

పోలీసులకు సమాచారం ఇవ్వాలి

ఆత్మకూరు(ఎం): గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కృష్ణయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిర మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మోత్కూరు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ కోరారు. శనివారం జరిగిన మహిళా సంఘం సమావేశంలో ఇందిర మహిళా శక్తి పథకంలో భాగంగా గ్రూపు ఎంటర్‌ప్రైజెస్‌లో ఒక గ్రూపునకు రూ.20 లక్షల వరకు యూనిట్‌కు సరిపడా రుణ సదుపాయం సుమారు రూ.3 లక్షల వరకు కల్పించడం జరుగుతుందని కమిషనర్ వివరించారు.

ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలి

మోత్కూరు : అసెంబ్లీ చరిత్రలో వీధి రౌడీలా మాట్లాడిన శాసన సభ్యుడు దానం నాగేందర్ శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి అన్నారు. శనివారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు దేవాలయంగా భావించే అసెంబ్లీలో దానం నాగేందర్ మాట్లాడిన తీరు తెలంగాణ ప్రజలను కించ పరిచే విధంగా ఉందన్నారు. దానం నాగేందర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

బీజేపీ మహిళామోర్చా మండల కమిటీ ఎన్నిక

రాజాపేట : బీజేపీ మహిళా మోర్చా మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. మహిళా మోర్చా మండల అధ్యక్షురాలిగా బూర్గు మౌనిక, ప్రధాన కార్యదర్శిగా వెంకటలక్ష్మి ఎన్నికయ్యారు.

రేపు ఎమ్మెల్యే పర్యటన

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పర్యటించనున్నారని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. శనివారం ఆయన విలేకరుతో మాట్లాడారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని పేర్కొన్నారు. గశివాజీనగర్, బంగారిగడ్డ, లక్కారం, తాళ్లసింగారం గ్రామాల్లో అమృత్ పథకం కింద నిర్మించనున్న ఓహెచ్ఎస్ ట్యాంకుల నిర్మాణాలకు సైతం శంకుస్థాపన చేస్తారన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండించండి

భువనగిరిటౌన్: పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడిని మేధావులు సంఘసంస్కర్తలు ఖండించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్దన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏషాల అశోక్ అన్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, ఆడివయ్యా సోమన సబిత, పుట్ట రమేష్, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బద్దం వెంకట్రెడ్డి, చిక్క నరసయ్య, బండెల ఎల్లయ్య, పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

భువనగిరిటౌన్: మున్సిపాలిటీలో ఈ నెల 5 నుంచి ప్రారంభం కానున్న 'స్వచ్ఛదనం పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ రామాంజులరెడ్డి కోరారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మందిరంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. 35వార్డులలో 7 గురు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. సమావేశంలో పలువురు అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

వలిగొండ : తల్లిపాలతోనే బిడ్డకు సంపూర ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనమ్మ అన్నారు. మండలంలోని రేడ్లరేపాక గ్రామంలో శనివారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. తల్లిపాలతోనే బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం తల్లి పాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎలిమినేటి వసంత,కందుల ప్రేమలత, తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

తల్లిపాలపై అవగాహన

భూదాన్‌పోచంపల్లి : పట్టణకేంద్రంలోని రాంనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బిడ్డల తలులు, గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రంజిత మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు తాగించడం వల్ల పిల్లలకు వ్యాధినిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వేముల సుమన్‌గౌడ్, హెల్త్ సూపర్‌వైజర్ అరుంధతి, శ్రీదేవి, ఏఎన్ఎంలు సుమతి, అనురాధ, అంగన్‌వాడీ టీచర్ డి. శివరాణి, ఆయాలు సంతోష, ఆశాకార్యకర్త వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముశిపట్లలో...

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామంలో తల్లి పాల వారోత్సవాలను శనివారం అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జి.వాణిశ్రీ, అంగన్‌వాడి టీచర్ భార్గవి, ఏఎన్ఎం మంజుల, ఎంహెచ్ఎల్‌సీ సుష్మలత పాల్గొన్నారు.

కొండగడపలో..

మోత్కూరు మున్సిపాల్టీ పరిధిలోని కొండగడప గ్రామంలో శనివారం తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు తల్లి పాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎ.రేణుక, కె.అలివేలుమంగ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, ఆయాలు బాలింతలు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

ముర్రు పాలే బిడ్డల భవితకు పునాది

గుండాల : బిడ్డల భవితకు ముర్రు పాలు పునాది అని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి జి.ఎస్.జ్యోత్స్న అన్నారు. శనివారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం తల్లులకు, గర్భవతులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, బిడ్డల పెరుగుదల, పర్యవేక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు షమీమ్‌భేగం, యాకుపాషాభేగం, పీహెచ్ఎన్ వనజ, ఏఎన్ఎం పర్వీన్, అంగన్‌వాడి టీచర్లు మహేశ్వరి, శ్యామల పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలంలోని కూరెళ్లలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

బొమ్మలరామారం : తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్షని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి అన్నారు.తల్లి పాల వారోత్సవాలలో భాగంగా మండలంలోని గ్రామంలో శనివారం జరిగిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు.గర్భిణులు ప్రసవించిన వెంటనే నవజాత శిశువుకు ముర్రుపాలను విధిగా పట్టించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ భరత్, అంగన్ వాడీ టీచర్‌లు కొండోజు మంజుల, రమాదేవి, ఏఎన్ఎంలు ఇంద్రజ్యోతి, పావని,ఆశ వర్కర్‌లు గౌతమి, మాధవి, పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని అందించాలి

మోటకొండూర్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించటానికి పౌష్టికాహారం ఎంతో ముఖ్యం అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విజయ్ అన్నారు. శనివారం మండలంలోని ఆరేగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ బొట్ల లావణ్య, హెల్త్‌సూపర్‌వైజర్ దేవావర, ధనమ్మ, ఆశాలు స్వరాజ్యం తదితరులు ఉన్నారు.

పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి

అడ్డగూడూరు : పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి సూపర్‌వైజర్ మధురమ్మ అన్నారు. మడంల పరిధిలోని అజింపేట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మధురమ్మ, శారద, రమ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

రాజాపేట : పిల్లలకు పౌష్టికాహారంతోనే సంపూర్ణ అర్యోగం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమణకుమారి అన్నారు. శనివారం మండలంలోని కుర్రారం, నెమిల, పాముకుంట, కాషగూడెం, మల్లగూడెం, నర్సాపురం, రేణికుంట తదితర గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి పిల్లలకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సిరిపురంలో..

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహిళలకు తల్లిపాల ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు శ్యామల, సంధ్య, అంగన్‌వాడీ టీచర్లు నవనీత, వసంత, జ్యోతి, సునీత పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని 3వ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీ కార్యకర్త అరుణ, మేరీ, పారిజాత, సంగీత తదితరులు పాల్గొన్నారు.